సర్పంచ్ స్థానాలకు 21 నామినేషన్లు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో ఖాళీ ఏర్పడిన ఆరు పంచాయతీల సర్పంచ్ స్థానాలకు 21 నామినేషన్లు దాఖలయ్యాయి. 96 వార్డు మెంబర్ల స్థానాలకు 123 నామినేషన్లు దాఖలయ్యాయి. గురువారంతో నామినేషన్ల గడువు ముగియగా, శుక్రవారం నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్ తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈనెల 14వ తేదీ తుది గడువని స్పష్టం చేశారు. అదేరోజు పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామన్నారు. ఈనెల 19న పోలింగ్ నిర్వహించనుండగా, అదే రోజు ఫలితాలను ప్రకటించనున్నట్లు చెప్పారు. రీ పోలింగ్ అవసరమైతే ఈనెల 20న నిర్వహిస్తామన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఇప్పటికే 84 మంది రిటర్నింగ్ అధికారులను, రిజర్వు ప్రాతిపదికన 29 మంది మొత్తం 113 మందిని కేటాయించారు.

వైసిపి పాలనలో...

- ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేకపోయారు
- సుజల స్రవంతిని పూర్తి చేసి జిల్లాకు గోదావరి జలాలు
- నదీ జలాలను వినియోగంతో జిల్లాను సస్యశ్యామలం చేస్తాం
- టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు

ఉత్తరాంధ్రకు అన్యాయం

బహిరంగ సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు నాయుడు

వంశధార రిజర్వాయర్ వద్ద సెల్ఫీ తీసుకుంటున్న చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి / కొత్తూరు / ఆమదాలవలస

వైసిపి పాలనలో ఉత్తరాంధ్రకు తీరని అన్యాయం జరిగిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరిలో భాగంగా హిరమండలంలోని వంశధార ప్రాజెక్టు, సరుబుజ్జిలి మండలం చిగురువలసలో వంశధార-నాగావళి అనుసంధాన పనులను గురువారం పరిశీలించారు. అనంతరం కొత్తూరులో బహిరంగ సభలో ప్రసంగించారు. రెండు జిల్లాలకు రెండు లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే తోటపల్లి ప్రాజెక్టుకు కాలువను కూడా ఈ ప్రభుత్వం నిర్మించలేకపోయిందన్నారు. వైసిపి నాలుగున్నరేళ్ల పాలనలో ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేకపోయిందని విమర్శించారు. రెండు జిల్లాల్లో సాగునీటి ప్రాజెక్టులకు టిడిపి ప్రభుత్వం ఎంత ఖర్చు చేసిందో, వైసిపి ఎంత వెచ్చించిందో రెండు జిల్లాలకు చెందిన మంత్రులు చెప్పాలని సవాల్ విసిరారు. జిల్లాలో వంశధార, నాగావళితో పాటు ఇతర చిన్న నదులున్నాయని, వాటిని వినియోగించుకుంటే జిల్లాను సస్యశ్యామలం చేయొచ్చన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పూర్తి చేసి, పోలవరం ద్వారా గోదావరి జలాలను తీసుకొస్తామని చెప్పారు. వంశధార, నాగావళి అనుసంధాన పనులను పూర్తి చేస్తామని తెలిపారు. వంశధార నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం అమలు చేస్తామని మోసం చేశారని విమర్శించారు. ఈ చట్టం అమలు చేస్తే ఎకరాకు రూ.19 లక్షలు, ఆర్ అండ్ ఆర్‌కు రూ.12 లక్షలు ఇవ్వాలని, అంత ఎవరికైనా అందిందా అని ప్రశ్నించారు.

వాలంటీర్లతో తప్పుడు పనులు

కరెంటు ఛార్జీలు పెంచి ప్రభుత్వం ప్రజలపై తీవ్ర భారం మోపుతోందని విమర్శించారు. జల, పవన, సోలార్ వంటి ప్రత్యామ్నాయ పద్ధతుల్లో కరెంటును ఉత్పత్తి చేస్తే విద్యుత్ ఛార్జీలను పెంచాల్సిన అవసరం లేదని చెప్పారు. వైసిపి ప్రభుత్వం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, రూ.ఐదు వేల వేతనంతో వాలంటీర్లను నియమించి వారితో తప్పుడు పనులు చేయిస్తోందన్నారు. టిడిపి అధికారంలోకొస్తే యువగళం ద్వారా రూ.మూడు వేల భృతి ఇస్తామని తెలిపారు.

జిల్లాల పునర్విభజనను సరిదిద్దుతాం

తాము అధికారంలోకొస్తే పాతపట్నం నియోజకవర్గం, కొత్తూరు మండలానికి పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. టిడిపి హయాంలో కొత్తూరుకు కేటాయించిన సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రిని ఎత్తేసే పరిస్థితికి తీసుకొచ్చారని విమర్శించారు. కొత్తూరు రూ.35 కోట్లతో తాగునీటికి నిధులు కేటాయిస్తే, అదీ అతీగతి లేకుండా పోయిందన్నారు. నియోజకవర్గంలో ఎక్కడైనా సిసి రోడ్లు, ఎత్తిపోతల పథకాలు నిర్మించారా అని ప్రశ్నించారు. గిరిజనులకు తాము అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని ధ్వజమెత్తారు. భామిని మండలాన్ని శ్రీకాకుళం జిల్లాలో కలపాలని ఆ మండలానికి చెందిన నాయకులు, ప్రజలు కోరిన విషయాన్ని ఎంపీ రామ్మోహన్ నాయుడు చంద్రబాబు దృష్టికి తీసుకురాగా, అధికారంలోకి వస్తే కలుపుతామన్నారు. దీంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా అస్తవ్యస్తంగా చేసిన జిల్లాల పునర్విభజనను సరిదిద్దే బాధ్యతను తీసుకుంటామని చెప్పారు.

ప్రాజెక్టుల సందర్శన

తొలుత ఆయన సరుబుజ్జిలి మండలంలోని చిగురువలసలో వంశధార-నాగావళి అనుసంధాన పనులను పరిశీలించారు. అక్కడ దళితులు ప్లకార్డులు పట్టుకుని నిల్చోవడాన్ని గమనించిన చంద్రబాబు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనుసంధాన ప్రాజెక్టుకు డి-పట్టా భూములు తీసుకున్న ప్రభుత్వం, ఇప్పటివరకు తమకు పరిహారం చెల్లించలేదని చంద్రబాబుకు చెప్పారు. దీనిపై న్యాయం చేస్తామని ఆయన హామీనిచ్చారు. అనంతరం హిరమండలంలోని వంశధార రిజర్వాయర్ పనులను పరిశీలించారు. అక్కడ సెల్ఫీ తీసుకున్నారు. వంశధార పనుల పరిస్థితిని వంశధార ఇంజినీరింగ్ అధికారులు ఆయనకు వివరించారు.

జన నీరాజనం

చంద్రబాబుకు అడుగడుగునా జనం నీరాజనం పలికారు. బూర్జ మండలం పాలవలస, కొత్తూరు మండలం పారాపురం వద్ద అభిమానులు, కార్యకర్తలు గజమాలతో సత్కరించారు. పారాపురం నుంచి కొత్తూరు నాలుగు రోడ్ల కూడలి వరకు సాగిన రోడ్‌షోలో మహిళలు పూలు చల్లారు. చంద్రబాబు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్ నాయుడు, మాజీ మంత్రులు నిమ్మకాయల చిన్నరాజప్ప, దేవినేని ఉమామహేశ్వరరావు, కిమిడి కళావెంకట్రావు, టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్, ఎమ్మెల్యే బెందాళం అశోక్, పాతపట్నం, శ్రీకాకుళం నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు కలమట వెంకటరమణ, గుండ లక్ష్మీదేవి, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ఘన స్వాగతం

బూర్జ : పార్వతీపురం మన్యం జిల్లా నుంచి బూర్జ మండలం పాలవలసకు చేరుకున్న చంద్రబాబు నాయుడుకు ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనెపు రామకృష్ణ నాయుడు, టిడిపి మండల అధ్యక్షులు వావిలపల్లి సీతారాం బాబునాయుడు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనుకున్న సమయం కంటే చంద్రబాబు రాక ఆలస్యమైనా ఎదురుచూశారు. వాహనంపై నుంచే ప్రజలకు చంద్రబాబు అభివాదం చేశారు. పాలవలస నుంచి మదనాపురం కూడలి వరకు రోడ్‌షో సాగింది.

9న జాతీయ లోక్ అదాలత్

జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా

మాట్లాడుతున్న జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా

ప్రజాశక్తి - శ్రీకాకుళం

సెప్టెంబర్ 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా తెలిపారు. జిల్లా కోర్టులోని జిల్లా జడ్జి ఛాంబరులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజీ మార్గమే రాజ మార్గమన్నారు. ఈ విషయాన్ని కక్షిదారులు గ్రహించి కేసులు రాజీ చేసుకోవాలని సూచించారు. సుమారు ఏడు వేల కేసులు రాజీకి సంబంధించినవిగా గుర్తించామన్నారు. జాతీయ లోక్‌అదాలత్‌కు సంబంధించి అందరికీ ముందస్తు సమాచారం అందించామన్నారు. లోక్‌అదాలత్ ఉద్దేశాన్ని కక్షిదారులకు విస్తృతస్థాయిలో వివరించామని అన్నారు. పలు ప్రభుత్వ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజాసంఘాలు, బార్ అసోసియేషన్ సభ్యులు లోక్‌అదాలత్ విజయవంతానికి సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. జిల్లాలో వాహన ప్రమాద కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని, వాటి పరిష్కారానికి ముందుకు రావాలన్నారు. ప్రతి కక్షిదారుడు జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తదితరులు

పక్కాగా ఇంటింటి ఓటరు సర్వే

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లాలో ఓటర్ల జాబితా పరిశీలన, ఇంటింటి ఓటరు సర్వే కార్యక్రమం నిబంధనల మేరకు చేపడుతున్నట్లు కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఇంటింటి ఓటరు సర్వేపై గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 5,87,151 డోర్ నంబర్లు కలవని వాటిలో 3,11,927 ఇళ్లను బూత్ లెవల్ అధికారులు వ్యక్తిగతంగా పరిశీలన పూర్తయినట్లు తెలిపారు. 53 శాతం సర్వే పూర్తయిందని తెలిపారు. ఒకే డోర్ నంబరులో పది కంటే ఎక్కువ ఓట్లు ఉన్న వివరాలు, వందేళ్లు దాటిన వారి వివరాలను పరిశీలిస్తున్నామన్నారు. రిటర్నింగ్ అధికారులు, మండల అధికారులు బూత్ లెవల్ అధికారులతో నిత్యం మాట్లాడుతూ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

ఎసిబికి చిక్కిన విఆర్ఒ

రూ.20 వేలు లంచం తీసుకుంటూ చిక్కిన వైనం

ప్రజాశక్తి - రణస్థలం

మండలంలోని కోటపాలెం గ్రామ రెవెన్యూ అధికారి పి.శ్రీనివాసరావు అవినీతి నిరోధకశాఖ అధికారులకు గురువారం చిక్కారు. భూమి పాస్ పుస్తకం మార్చడానికి రూ.20 వేలు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఎసిబి డిఎస్‌పి బి.వి.ఎస్.ఎస్ రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం... రణస్థలం మండలం కోటపాలెంకు చెందిన గొర్లె సన్యాసప్పలనాయుడు కొన్నాళ్ల కిందట మరణించారు. ఆయనకు ఇద్దరు భార్యలు. మొదటి భార్య వరలక్ష్మి, రెండో భార్య శ్రీదేవి. ఇటీవల భూ సమగ్ర రీ సర్వేలో సన్యాసప్పలనాయుడుకు చెందిన భూములకు సంబంధించిన పాస్ పుస్తకాలు రెండో భార్య శ్రీదేవి పేరుతో వచ్చాయి. దీంతో మొదటి భార్య వరలక్ష్మి రణస్థలం తహశీల్దార్‌కు, స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేసి న్యాయం చేయాలని కలెక్టర్ ఆదేశించడంతో, ఆ దరఖాస్తు విజయనగరంలో నివాసం ఉంటున్న కోటపాలెం విఆర్ఒ శ్రీనివాసరావు వద్దకు వెళ్లింది. విఆర్ఒను కలిసిన వరలక్ష్మి సమస్యను వివరించారు. పాస్ పుస్తకాలు మార్చడానికి రూ.30 వేలు లంచం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అంత మొత్తం ఇవ్వలేనని, రూ.20 వేలు ఇస్తానని ఆమె ఒప్పందం కుదుర్చుకున్నారు. లంచం డిమాండ్ చేయడంతో ఆమె ఎసిబి అధికారులను ఆశ్రయించారు. వారి సూచనల మేరకు రూ.20 వేలు తీసుకుని ఆమె విజయనగరంలో విఆర్ఒ నివాసానికి వెళ్లారు. లంచం డబ్బులు అందజేస్తుండగా, ఎసిబి అధికారులు దాడి చేసి నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం విఆర్ఒ శ్రీనివాసరావును రణస్థలం తహశీల్దార్ కార్యాలయానికి తీసుకొచ్చి స్టేట్‌మెంట్స్ రికార్డు చేశారు. కేసు నమోదు చేసి ఆయన్ను అరెస్టు చేశారు. విశాఖపట్నం ఎసిబి కోర్టులో విఆర్ఒను హాజరుపరుస్తామని డిఎస్‌పి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే 14400 నంబరుకు ఫిర్యాదు చేయాలని, శ్రీకాకుళంలోని ఎసిబి కార్యాలయానికి నేరుగా వచ్చి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకుంటామన్నారు. దాడిలో ఎసిబి సిఐలు భాస్కరరావు, హరి సిబ్బంది పాల్గొన్నారు.

ఎసిబి అధికారులకు పట్టుబడిన విఆర్ఒ శ్రీనివాసరావు

ఉపాధ్యాయ ఉద్యమ దిక్సూచి యుటిఎఫ్

స్వర్ణోత్సవ వేడుకల్లో రాష్ట్ర కార్యదర్శి చౌదరి రవీంద్ర

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఉపాధ్యాయ ఉద్యమాలకు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) దిక్సూచి అని ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి చౌదరి రవీంద్ర అన్నీరు. యుటిఎఫ్ ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆవిర్భావ సభను గురువారం నిర్వహించారు. తొలుత యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. చెన్నుపాటి లక్ష్మయ్య, దాచూరి రామిరెడ్డి, కడలి గంగిశెట్టి, సుబ్బరాజు, సూర్యనారాయణ, అప్పారి వెంకటస్వామి, నాగటి నారాయణకు జోహార్లు అర్పించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహతో యుటిఎఫ్ పనిచేస్తోందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పోరాడుతూ మేటి సంఘంగా నిలిచిందన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.అప్పారావు ఎస్.కిషోర్ కుమార్, సీనియర్ నాయకులు గొంటి గిరిధర్, ఎం.వాగ్దేవి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, సంక్షేమం, విద్యాభివృద్ధి కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1974 ఆగస్టు పదో తేదీన యుటిఎఫ్ ఆవిర్భవించిందని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం పోరాటాలు చేపట్టి విజయాలు సాధించిందని గుర్తుచేశారు. జాతీయస్థాయిలోనూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, విద్యారంగ అభివృద్ధికి ఎస్‌టిఎఫ్ఐ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిందన్నారు. సమస్యలపై ఉద్యమిస్తున్న ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులను అక్రమ అరెస్టులు, కేసులు నమోదు చేస్తూ ప్రభుత్వం ఇబ్బందులు పెడుతోందన్నారు. ఇటువంటి పరిస్థితులను సైతం ఎదుర్కొని ఉద్యమాన్ని ముందువరుసలో ఉంచుతూ యుటిఎఫ్ పయనిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు హెచ్.అన్నాజీరావు, జి.సురేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.ఉమాశంకర్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ బి.రవికుమార్, నాయకులు పి.బాబూరావు, కె.వెంకటరావు, డి.రాము, జి.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలనతో ఆరోగ్యం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

అపోహలను తొలగించేందుకు మాత్రలు వేసుంటున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

జిల్లావ్యాప్తంగా 2 నుంచి 19 ఏళ్ల లోపు వారు నులిపురుగుల నివారణకు ఆల్బెండాజోల్ మాత్రలు తప్పక వేసుకోవాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో అరసవల్లిలోని కోరాడవీధిలోని నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు మాత్రలువేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్బెండాజోల్ మాత్రలు వేసుకోవడం వల్ల ఏవిధమైన ఇబ్బందులు ఉండవన్నారు. ఏ విధమైన ఇబ్బందులు తలెత్తినా వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. తన పిల్లలకు ఈ మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. పాఠశాలకు రాని విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేయాలన్నారు. జిల్లాలో 4,44,162 మంది పిల్లలు ఉన్నట్లు చెప్పారు. వారందరికీ మాత్రలు వేయించాలన్నారు. నులిపురుగులు సోకిన పిల్లలు, కిశోర బాలలు ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. నులిపురుగుల వల్ల రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటివి ఉంటాయని చెప్పారు. కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ ముందుగా మాత్రలు వేసుకుని, అనంతరం విద్యార్థులకు వేశారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి, శ్రీదేవి, డిపిఎంఒ లింగరాజు, సాయిదివ్య, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ.విమల కుమారి ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు

నేడు సున్నా వడ్డీ లబ్ధి

శ్రీకాకుళం : రాష్ట్ర ప్రభుత్వం సున్నా వడ్డీ పథకాన్ని ఈనెల 11వ తేదీన అమలు చేయనుందని మెప్మా పీడీ కిరణ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజును గురువారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. సున్నా వడ్డీ కార్యక్రమం ప్రారంభానికి హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ నాలుగో విడతలో జిల్లాకు సంబంధించిన నాలుగు మున్సిపాల్టీల్లో సున్నా వడ్డీ కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.29.27 కోట్ల మేర లబ్ధి చేకూరుతుందని చెప్పారు. ఆయనతో పాటు బి.ఎల్ వెంకటరావు, ఎల్.హెచ్.బి భాస్కర్, సిఎంఎం మోహన్ తదితరులున్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కాంతారావు

ఇంత ధరలోనూ టమాటా చట్నీ పెట్టారా?

'మధ్యాహ్న భోజనం'పై ఆహార భద్రతా కమిషన్ సంతృప్తి

ప్రజాశక్తి - టెక్కలి

టమాట ధర పెరిగి ఇళ్లలో వండుకోవడానికే ఆలోచిస్తున్న సమయంలో, జగనన్న గోరుముద్దలో భాగంగా పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కార్మికులు వండి పెట్టడంపై రాష్ట్ర ఆహార భద్రతా కమిషన్ సభ్యులు బి.కాంతారావు ఆశ్చర్యపోయారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలని గురువారం ఆయన సందర్శించారు. గోరుముద్ద పథకం అమలు తీరును పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. విద్యతోనే ఉన్నత భవిష్యత్ ఉంటుందని, విద్యార్థులందరూ బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. పేదరికంతో విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కారాదని, బాల కార్మికులుగా మారకూడదని ప్రభుత్వం అమ్మఒడితో పాటు పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. నాడు-నేడుతో పాఠశాలల రూపురేఖలు మార్చి, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిద్దేందుకు కృషి చేస్తోందని చెప్పారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో గోరుముద్ద పేరుతో రోజుకో మెనూ అమలు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు ఆహార సమస్యలు ఏమైనా ఉంటే 9966242414 నంబరుకు ఫోన్ చేయాలన్నారు. తొలుత ఆదిఆంధ్రావీధి, గొల్లవీధిలోని అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. చిన్నబజారులో చౌకధరల దుకాణాన్ని సందర్శించి సరుకుల పంపిణీని పరిశీలించారు. బియ్యం బస్తాలో తరుగు ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేసి తరుగుకు గల కారణాలను తెలుసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారి రమణను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎండిఎం అధికారి ఎం.శ్రీనివాసరావు, తహశీల్దార్ ప్రవల్లికా ప్రియ, ఐసిడిఎస్ సిడిపిఒ పి.శోభారాణి, పౌరసరఫరాల సంస్థ సహాయ మేనేజర్ ఎ.దామోదర్, ఎంఇఒ డి.తులసీరావు రెడ్డి, ఇన్‌ఛార్జి హెచ్ఎం ఆర్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారాన్ని పరిశీలిస్తున్న డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్

రైల్వేస్టేషన్లలో పరిశుభ్రతకు ప్రాధాన్యం

రైల్వే డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్

ప్రజాశక్తి - ఆమదాలవలస

రైల్వేస్టేషన్లలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు రైల్వే డివిజనల్ మేనేజర్ సౌరభ్ ప్రసాద్ అన్నారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆయన శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్‌ను గురువారం పరిశీలించారు. రెండు, మూడు రైల్వే ప్లాట్‌ఫారాల్లో అధికారులను అడిగి పలు వివరాలను తెలుసుకున్నారు. అనంతరం రైల్వే పారిశుధ్య కార్మికులు, క్యాంటీన్ సిబ్బంది, స్థానిక రైల్వే అధికారులతో ముచ్చటించి పలు సూచనలు చేశారు. రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ డిసిఎం త్రిపాఠి, అడిషనల్ డిసిఎం సునీల్ కుమార్, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ గణేష్ తాప, స్టేషన్ మాస్టర్ మొదలవలస రవి, చీఫ్ బుకింగ్ సూపర్‌వైజర్ శివశంకర్, రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడి కోర్టు పొందూరు.
IA 189/020 in OS 74/2020 & OS 74/2020

Between: పైడి పెద్దిగారి ప్రసాదరావు వగైరాలు
--వాదులు

And: కిల్లి ఆనందరావు వగైరాలు
--ప్రతివాదులు

To
R5/D5 కిల్లి/కంచరావు భాను W/o వెంకట రమేష్, డోర్. నెం. 5-188, కిల్లివీది, కింతలి గ్రామం, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా.

మీపై వాదులు Injunction దావా వేసి యున్నారు. పైదావాలో ప్రతివాది నెం.5 IA189/020 రెస్పాడెంట్ నెం.5 గా ఉన్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు కట్టినను తప్పించుకోనుచున్నారు. అందు వలన మీరు **తేది.16-08-2023న** మీ హాజరు నిమిత్తం వాయిదా వేసి యున్నారు. కనుక **తేది 16-08-2023న ఉ॥ 10.30 గ॥లకు** పై కోర్టులో మీరు హాజరు కాగలరు. లేని పక్షములో మీ పరోక్షమున తీర్మానం చేయడమగునుని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

K. NAGABHUSHNA RAO,
K. ASHOK KUMAR
S. VASUDEVARAO
ADVOCATE, SRIKAKULAM.
CELL: 9440149767.

అధికారులతో మాట్లాడుతున్న జెడ్‌పి చైర్‌పర్సన్ విజయ

సాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

జెడ్‌పి చైర్‌పర్సన్ విజయ

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురంలో సాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. బాహుదా నదిపై ఉన్న సాగునీటి ఛానల్, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిస్థితులపై గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి దృష్టికి ఇచ్ఛాపురం నియోజకవర్గ సాగునీటి సమస్యలపై, బాహుదా నదిపై 11 గ్రోయిన్ల గురించి, లిఫ్ట్ ఇరిగేషన్ ఈదుపురం, లొద్దపుట్టి గురించి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ తీసుకెళ్లారని అన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన సిఎం ఆ లేఖలను ఇరిగేషన్ ఎస్ఇకి పంపించి గ్రోయిన్లు, లిఫ్ట్ ఇరిగేషన్లపై సమగ్ర నివేదిక కోరారని అన్నారు. దీంతో ఇరిగేషన్ ఎస్‌సి సుధాకర్, డిఇ జి.వి.రమణ, ఎఇ ఎం.ఎస్.పాణిగ్రహి బృందంతో పరిశీలించామని అన్నారు. బాహుదా నదిపై ఉన్న హరిపురం, రత్తకన్న, బెల్లుపడ, బిర్లంగి, శాసనం, కేసుపురం, డొంకురు, బుర్జపాడు, ఈదుపురం, లొద్దపుట్టి తదితర గ్రామాల లిఫ్ట్ ఇరిగేషన్లు, గ్రోయిన్లు పరిశీలించి నివేదిక తయారు చేశామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిపి బోర పుష్ప, కారంగి మోహనరావు, దక్కత నూకయ్యరెడ్డి, బాకి లక్ష్మీనారాయణ, సంతోష్ కుమార్, వర్క్ఇన్‌స్పెక్టర్ రాజు, రైతులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న రాజా

ఫెన్సింగ్ క్రీడాకారులకు ప్రత్యేక గుర్తింపు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో ఫెన్సింగ్ క్రీడాకారులకు ప్రత్యేక గుర్తింపు ఉందని, మరిన్ని పతకాలు సాధించి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని నగరానికి చెందిన వ్యాపారవేత్త బలభద్రుని రాజా సూచించారు. జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యాన నగరంలోని టౌన్ హాల్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీలు, రాష్ట్ర స్థాయి ఎంపికలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫెన్సింగ్ క్రీడను జిల్లాలో అభివృద్ధి చేసేందుకు సంపూర్ణ సహకారం అందిస్తానని అన్నారు. శిక్షణలను సద్వినియోగం చేసుకుని ఫెన్సింగ్ పోటీల్లో క్రీడాకారులు రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఫెన్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తైక్వాండో శ్రీను, వైశ్యరాజు మోహన్, గిడుతూరి వెంకటేశ్వరరావు, సుధీర్ వర్మ, గురుగుబెల్లి ప్రసాద్, సంపతిరావు నాయుడు, పీడీ డి.భవాని, ఎన్ఐఎస్ కోచ్ జోగిపాటి వంశి, గౌతమ్, నవీన్, మదన్ పాల్గొన్నారు.

ఎంపికైన క్రీడాకారులు

ఈ నెల 12 నుంచి 13 వరకూ భీమవరంలోని ఎస్ఆర్ కెఆర్ ఇంజినీరింగ్ కాలేజీ వేదికగా జరుగనున్న అండర్-20 ఫెన్సింగ్ రాష్ట్రస్థాయి జూనియర్ ఛాంపియన్ షిప్ పోటీలకు జిల్లా నుంచి పలువురు క్రీడాకారులు ఎంపికయ్యారు. జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచిన వారిని ఎంపిక చేశారు. బాలురు ఫాయిల్ విభాగంలో సంపతరావు గౌతమ్ చంద్ర, డి.ప్రణయ్, జి.చంద్రశేఖర్, పి.సునీల్, ఇప్పి విభాగంలో ఎస్.మురళీకృష్ణ, ఎస్.రోహిత్‌రాజు, కె.జయప్రకాష్, వై.దిలీప్‌కుమార్‌లు ఎంపికయ్యారు. బాలికల ఫాయిల్ విభాగంలో కె.ఎస్.భవాని, వి.బేబీషామిలి, ఎం.శ్రీమనస్వి, ఇప్పీ విభాగంలో ఎం.బ్లెస్సీ రేచల్, ఎస్.అర్చన, ఎస్.యమునలు ఎంపికయ్యారు. ఈ ఎంపిలకు న్యాయనిర్ణేతగా ఎన్ఐఎస్ కోచ్ జోగిపాటి వంశీ వ్యవహరించారు.

ఘనంగా డీవార్మింగ్ డే

లావేరు : మండలంలోని బుడుమూరు పాఠశాలలలో విద్యార్థులకు రక్తహీనత నివారణకు నులిపురుగు మాత్రలను ప్రధానోపాధ్యాయుడు ఉరిటి శ్రీనివాసరావు వేశారు. కార్యక్రమంలో పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు, జూనియర్ రెడ్‌క్రాస్ నోడల్ టీచర్ పూజారి గోవిందరావు, ఎఎన్ఎం వరలక్ష్మి, యామిని పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : పిల్లల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని పల్లివూరు సర్పంచ్ మామిడి

లావేరు : మాత్రలు వేస్తున్న వైద్య సిబ్బంది

భాస్కరరావు అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా బెజ్జివానిపేట ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు దగ్గరుండి వేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వాగ్దేవి, ఉపాధ్యాయులు రమణ, ఆశా కార్యకర్త సైనీ హేమలత, అంగన్వాడీ కార్యకర్తలు చామంతి, సావిత్రి, జగన్మోహిని పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : స్థానిక జ్ఞానభారతి సీనియర్ సెకండ్రి స్కూల్‌లో 922 మంది విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను ఆశా కార్యకర్తలు ఎస్.శోభారాణి, ఎస్‌సంతోష్‌బెహరాలు వేశారు. కార్యక్రమంలో జ్ఞానభారతి విద్యా సంస్థల కార్యదర్శి జోహర్ ఖాన్, ట్రస్టీ రమణమూర్తి పాల్గొన్నారు.

సోంపేట : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు ఎంపిపి నిమ్మ దాసు నులిపురగుల నివారణ మందును పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సౌజన్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : విద్యార్థులకు మాత్రలు వేస్తున్న సర్పంచ్ భాస్కరరావు

కోటబొమ్మాళి: స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎంఇఒ ఎస్.అప్పలరాజు నులిపురుగుల నివారణా మందులను పంపణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు డబ్బీరు గోవిందరావు, సామ సంజీవరావు పాల్గొన్నారు.

నందిగాం : మండలంలోని నౌగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్యాధికారులు కె.అనితకుమారి, పి.అంజలి, కె.సుకన్య విద్యార్థులకు నులిపురుగుల నివారణా మందులను పంపిణీ చేశారు.

బూర్జ : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు జి.రాజశేఖర్, పావనిలు విద్యార్థులకు నులిపురురుగల నివారణా మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పోరుబాటే యుటిఎఫ్ లక్ష్యం

టెక్కలి : ఉపాధ్యాయ ఉద్యమాల్లో తనకంటూ ప్రాధాన్యతని, గుర్తింపుని సంపాదించుకున్న యుటిఎఫ్ నిరంతరం ఉపాధ్యాయ ఉద్యమాలకే అంకితమని జిల్లా కార్యదర్శి కురమాన దాలయ్య అన్నారు. యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి కుప్పిలి కామేశ్వరరావు, సీనియర్ నాయకులు పాలవలస ధర్మారావు, మండలశాఖ అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ, రోణంకి విజయ్‌కుమార్, తమ్మినేని వైకుంఠరావు, డొంకాన పాపారావు, ఇసంపల్లి చిన్నవాడు పాల్గొన్నారు.

రణస్థలం : రణస్థలంలో యుటిఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.శంకరరావు, ఎల్.కోదండరామయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.నారాయణరావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ బి.రవికుమార్, మండల కోశాధికారి డి.కుమార్‌స్వామి, సీనియర్ సభ్యులు డి.రామారావు పాల్గొన్నారు.

మందస : మండలంలోని హరిపురం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా

రణస్థలం : జెండాను ఎగురవేస్తున్న నాయకులు

మందస : జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

మండల అధ్యక్షులు జగదీష్ బడిత్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి రాజాన పరమేశ్వరరావు మాట్లాడారు. విద్యారంగానికి సామాజిక బాధ్యతతో 50 వసంతాలుగా యుటిఎఫ్ ఎనలేని సేవలు అందిస్తుందని తెలిపారు. ఈ నెల 12న నిర్వహించనున్న ఆందోళలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ గుంట కోదండరావు, జిల్లా అకాడమిక్ సెల్ కో-కన్వీనర్ గున్న రమేష్, ప్రధానోపాధ్యాయులు ఎల్.సాంబమూర్తి, ఎం.చక్రధరరావు, కె.సోమేశ్వరరావు, కె.మాధవరావు, డి.ఈశ్వరరావు, ఎస్.కుమారస్వామి, పి.కొండలరావు, జి.తేజేశ్వరరావు, జి.లోహితాసుడు, జగన్మోహనరావు పాల్గొన్నారు.

కవిటి : మొక్కను నాటుతున్న ఎమ్మెల్సీ రామారావు

మాతృభూమి రుణం తీర్చుకోలేనిది

ప్రజాశక్తి- కవిటి

మనం ఎన్ని త్యాగాలు చేసినా మాతృభూమి రుణం తీర్చుకోలేనిదని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మండలంలోని లండారిపుట్టుగలో ఆజాద్ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం నా భూమి-నా దేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల నిస్వార్థ కృషి ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని అన్నారు. ప్రతిఒక్కరూ తనతమకు తోచిన విధంగా మాతృభూమి సేవలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం మాతృభూమి సేవలో ప్రతిఒక్కరూ పాల్గొంటామని ప్రతిజ్ఞ చేసి, మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు కడియాల ప్రకాష్, ఎంపిడిఒ సూర్యనారాయణరెడ్డి, కార్యదర్శి మన్మథరావు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

జి.సిగడాం : మండలంలోని వెలగవాడలో నా మట్టి-నా దేశం ప్రారంభోత్సవంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు మీసాల వెంకటరమణ, సర్పంచ్ బొళ్ల జనార్ధనరావు, కార్యదర్శి చేట్రోలు సురేష్, ఇసి గేదెల పురుషోత్తం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పలాస : స్వతంత్ర సమరయోధులను స్మరించుకోవాలని ఎంపిడిఒ ఎన్.రమేష్‌నాయుడు అన్నారు. మండలంలోని ఈదురపల్లిలో మన భూమి- మన దేశం కార్యక్రమంలో భాగంగా ఆజాదిక అమృత్ మహోత్సవ వేడుకల్లో భాగంగా స్వతంత్ర సమరయోధులకు గురవారం ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశాన్ని బ్రిటీషు పాలన నుంచి విముక్తి చేసి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టిన స్వతంత్ర సమరయోధుల వీర చరిత్రను ప్రతిఒక్కరూ తెలుసుకోవాలన్నారు. దేశం కోసం ప్రాణాలు

పలాస : చిత్రపటాల వద్ద నివాళ్లర్పిస్తున్న నాయకులు

సంతబొమ్మాళి : ప్రారంభిస్తున్న సర్పంచ్ రామిరెడ్డి

అర్పించిన వీర సైనికులకు నివాళ్లర్పించడమే మన భూమి-మన దేశం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బోడసింగి ధనుంజయరావు, పంచాయతీ విస్తరణ అధికారి మెట్ట వైకుంఠరావు, ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఒ శంకరరావు, పంచాయతీ కార్యదర్శి ఫాల్గుణరావు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : మండలంలోని గోవిందపురం పంచాయతీ పంగజగ్గుపేటలో నాభూమి-నాదేశం, 'నేల తల్లికి నమస్కారం-వీరులకు వందనం కార్యక్రమాన్ని సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి ప్రారంభించారు. అనంతరం మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సిహెచ్.ప్రమీల, మాజీ సర్పంచ్ మండపాక నర్సింగరావు, కార్యదర్శి ఎస్.ఢిల్లేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ ఆర్.వీరన్న పాల్గొన్నారు.

చింపేసిన ఎంజిఆర్ ఫ్లెక్సీలు

రచ్చకెక్కిన గ్రూపు రాజకీయాలు

- కలమట, ఎంజిఆర్ గ్రూపుల మధ్య వార్
- పరస్పరం ఫిర్యాదులు

ప్రజాశక్తి- పాతపట్నం

హిరమండలం వంశధార ప్రాజెక్టు పరిశీలనకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు పర్యటన సందర్భంగా పాతపట్నం నియోజకవర్గంలో మరోసారి గ్రూపు రాజకీయాలు రచ్చకెక్కాయి. బుధవారం రాత్రి హిరమండలం వంశధార ప్రాజెక్టు వద్ద కలమట, ఎంజిఆర్ గ్రూపులకు చెందిన నాయకులు ఫ్లెక్సీలు కట్టడంలో వివాదం నెలకొంది ఎంజిఆర్ ఫ్లెక్సీలు కట్టడానికి వచ్చిన నాయకులు, కలమట గ్రూపునకు చెందిన నాయకులు ఫ్లెక్సీలు కడుతుండగా... వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వారి సమక్షంలోనే ఒకరినొకరు దాడి చేసుకున్నారు. దీంతో పరస్పరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకున్నారు. ఇలా ఉంటే ఉదయం మరోసారి కొత్తూరు మండలం మెట్టూరు కూడలి వద్ద ఫ్లెక్సీలు కడుతున్న ఎంజిర్ అనుచరులను చూసి కోపోద్రిక్తుడైన పాతపట్నం ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ ఫ్లెక్సీలు కట్టడానికి మీరెవరు, ఇకపై ఉపేక్షించేది లేదని దూషించారు. విషయాన్ని మామిడి గోవిందరావు దృష్టికి కిందిస్థాయి నాయకులు తీసుకెళ్లారు. ఆయన రాష్ట్ర, జిల్లా నాయకత్వం దృష్టిలో పెడతానని తెలిపారు.

సబ్ కలెక్టర్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

సబ్ కలెక్టర్‌కు సన్మానం

టెక్కలి : టెక్కలి సబ్‌కలెక్టర్‌గా విధులు నిర్వర్తించి ఉద్యోగోన్నతిపై బదిలీ అయిన టి.రాహుల్‌కుమార్‌రెడ్డిని కార్యాలయ సిబ్బంది గురువారం సన్మానించారు. పది నెలల కాలంలో టెక్కలి డివిజన్ అభివృద్ధిలో ఆయన చూపిన చొరవని పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్కలి డివిజన్‌లో విధులు నిర్వర్తించడం సంతృప్తికరంగా ఉందన్నారు. కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు చూపిన సహాయాన్ని ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. సమిష్టి కృషి ఉంటే ఎంతటి ఫలితాన్నయినా సాధించవచ్చునన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ రాజమోహన్, తహశీల్దార్లు కురమాన ప్రవల్లికాప్రియ, చలమయ్య, కార్యాలయ సిబ్బంది లక్ష్మణరావు, పిసి నంద, పద్మ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీలకు

ఈషాప్రకృతి ఎంపిక

ఈషాప్రకృతి

పలాస : విశాఖ జిల్లా ఆనందపురం మండలం శోంట్యాం పట్టణంలో బుధవారం జరిగిన సబ్ జూనియర్ మార్షల్ ఆర్ట్స్‌జిల్లా స్థాయి పోటీల్లో పలాసకు చెందిన బందాపు ఈషా ప్రకృతి ఎంపికైంది. స్కై మార్షల్ ఆర్ట్స్ అసిసియేషన్ ఆధ్వర్యాన జరిగిన పోటీల్లో విశాఖ జిల్లా విజ్ఞాన విహార్ రెసిడెన్సియల్ విద్యాలయంలో 6వ తరగతి చదువుతుంది. గుడిలోవలో రాష్ట్రస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పాల్గొనే అవకాశం సాధించింది. తండ్రి తిరుమల పలాసలో జర్నలిస్టుగా పనిచేస్తున్నారు. ఈషా ఎంపికపై పలాస-కాశీబుగ్గకు చెందిన పలువురు అభినందనలు తెలిపారు.

దరఖాస్తులకు ఆహ్వానం

శ్రీకాకుళం అర్బన్ : రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, వైఎస్ఆర్ లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డుల కోసం జిల్లాలోని క్రీడాకారులు దరఖాస్తు చేసుకోవాలని డిఎస్‌డిఒ కె.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డులకు క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని అన్నారు. పూర్తి బయోడేటాతో పాటు సంబంధిత స్పోర్ట్స్ ధ్రువపత్రాలు, రెండు పాస్ ఫొటోలు జత చేసి ఈ నెల 20 లోగా sportsinap@gmail.com, incentives.schemes@gmail.com పంపించాలని సూచించారు. ఇతర వివరాలకు 9866098642 సెల్ నంబరును సంప్రదించాలని సూచించారు.



'టొయోటా రూమిన్' కారు విడుదల

ప్రజాశక్తి- శ్రీకాకుళం

నగరంలోని పెద్దపాడు రోడ్డు ఉన్న లీల కృష్ణ టొయోటా షోరూంలో టొయోటా కిర్లోస్కర్ మోటర్ పూర్తి సరికొత్త టయోటా రూమిన్ కారును వర్చ్యువల్ సమావేశం ద్వారా టొయోటా కిర్లోస్కర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అద్భుతమైన ఇంధన సామర్థ్యంతో గొప్పగా చెప్పుకునే కొత్త కాంపాక్ట్ ఎంపివిగా నిలుస్తుందని అన్నారు. బి-ఎంపివి విభాగంలోకి టయోటా ప్రవేశాన్ని సూచిస్తూ సౌలభ్యం, సౌకర్యం, విశ్వసనీయత, మనశ్శాంతి కోరుకునే కుటుంబాల కోసం పూర్తి సరికొత్త టయోటా రూమియన్ ప్రతిష్టాత్మకమైన, అనుకూలమైన ఎంపికను అందజేస్తుందని అన్నారు. పూర్తి సరికొత్త టొయోటా రూమియన్‌లో నియో డ్రైవ్ టెక్నాలజీ, ఈ-సిఎన్‌జి టెక్నాలజీతో కూడిన శక్తివంతమైన కె సిరీస్ 1.5-లీటర్ పెట్రోల్ ఇంజిన్ ఉందని అన్నారు. టయోటా కిర్లోస్కర్ మోటర్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మసకాజు యోషిమురా మాట్లాడుతూ 'టొయోటాలో, మేము ప్రపంచ స్థాయి వాహనాలను డెలివరీ చేయడం కంటే ముందుకు వెళ్తున్నామని నమ్ముతున్నామని అన్నారు. పూర్తి సరికొత్త టొయోటా రూమియన్ ఈ నైతికతను స్వీకరిస్తుందని అన్నారు.

'ఐతమ్' విద్యార్థులకు ప్రాజెక్టులపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న రీసెర్చ్ స్కాలర్లు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల బిటెక్ సిఎస్ఇ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు 50 ప్రాజెక్ట్‌పై ఐతమ్ విద్యాంజలి విభాగం ఆధ్వర్యాన గురువారం అవగాహనా సదస్సు నిర్వహించినట్లు డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు గురువారం తెలిపారు. ఢిల్లీకి చెందిన ఉమర్ మజీద్ సాదా, జామియా మిరియా ఇస్లామియా మైక్రోసాఫ్ట్ ఫ్రీలాన్సర్ రీసెర్చ్ స్కాలర్లు మాట్లాడుతూ ప్రాజెక్టుల ఆవస్యకత, ఎటువంటి ప్రాజెక్టను విద్యార్థులు ఎంచుకోవాలి వంటి అంశాలపై విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. హెచ్ఎంఎల్, ఎంఎల్, ఎస్క్యూఎల్, ఎంక్యూఎల్, బ్లాక్చైన్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. క్విజ్, ఆండ్రాయిడ్, వెబ్ డెవలప్‌మెంట్, స్పార్టింగ్ వి.జవలైజేషన్, సోషల్ మీడియా, ఈ-కామర్స్ రంగాల్లో రాణించాలంటే ఎటువంటి ప్రాజెక్టులు తీసుకోవాలన్న విషయాలను క్షుణ్ణంగా తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావులు, ఐతమ్ నోడల్ అధికారి ఎస్.భాస్కరబాబు, డాక్టర్ యు.డి.ప్రసన్న, సీనియర్ అధ్యాపకులు టి.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర ద్రోహి చంద్రబాబు

వైసిపి ప్రచార విభాగం జోనల్ ఇన్‌ఛార్జి చింతాడ రవికుమార్

ఆమదాలవలస : ఉత్తరాంధ్ర ద్రోహి మాజీ సిఎం చంద్రబాబు నాయుడు అని వైసిపి ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్ అన్నారు. చంద్రబాబు ు జిల్లాలోని ప్రాజెక్టులు పరిశీలనకు రావడాన్ని నిరసిస్తూ పట్టణంలోని బొడ్డేపల్లి పేట వద్ద ఉన్న జగనన్న ప్రజాసేవ కార్యాలయం వద్ద నల్ల బెలూన్లు ఎగరవేస్తూ ఉత్తరాంధ్ర ద్రోహి చంద్రబాబు గో బ్యాక్ అంటూ ప్లకార్డులు పట్టుకొని నాయకులతో గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ వై.కృష్ణ పోలీసులతో అక్కడకు చేరుకొని రవితో పాటు మరో 15 మంది యువకులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం శ్రీకాకుళం రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు జిల్లాకు చేసిన ప్రాజెక్టులు

నిరసన తెలియజేస్తున్న వైసిపి నాయకులు

ఏమైనా ఉంటే ఒక్కటైనా చెప్పాలని డిమాండ్ చేశారు. రాజశేఖర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి జిల్లాకు వంశధార, ఆఫ్‌షోర్ రిజర్వాయరు, ఉద్దానం సర్ఫేస్ డ్రింకింగ్ వాటర్, ట్రిపుల్ ఐటి, అంబేద్కర్ యూనివర్సిటీ, మెడికల్ కాలేజీ లాంటి ప్రాజెక్టులను తీసుకువచ్చారని అన్నారు. సంతబొమ్మాళి మూలపేట పోర్టు, బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్, జెట్టి, పలాసలో కిడ్నీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వంటి వాటిని తీసుకువచ్చి జిల్లాను అభివృద్ధి పథంలో నడుపుతున్నారని అన్నారు.

బోధనా నైపుణ్యాన్ని పెంచుకోవాలి

ప్రజాశక్తి- పొందూరు

సాంకేతిక పరికాలను ఉపాధ్యాయులు వినియోగిస్తూ బోధనలో నైపుణ్యాన్ని పెంచుకోవాలని ఎంఇఒ-2 పట్నాన రాజారావు అన్నారు. మండలంలోని కింతలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డు (ఐఎఫ్‌పి)పై ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణను గురువారం ప్రారంభించారు. సంప్రదాయ బ్లాక్ బోర్డు, గ్రీన్ బోర్డులపై కాకుండా ఐఎఫ్‌పిపై బోధన వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌పి బోధన కోర్స్ డైరెక్టర్ సురేష్‌కుమార్, డీఆర్‌పి జి.వి.రమణ, కింతలి ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు రవికుమార్, రిసోర్స్ పర్సన్లు రామకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కవిటి : కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే అశోక్

ఘనంగా ఎమ్మెల్యే అశోక్ పుట్టినరోజు వేడుకలు

కవిటి: ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళ అశోక్ జన్మదిన వేడుకలు మండలంలోని రామయ్యపుట్టుగలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, అనధికారులు రామయ్యపుట్టుగ చేరుకుని ఎమ్మెల్యే అశోక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు ముద్దుగా పిలుచుకునే బెందాళం బాహుబలి పేరుతో తయారు చేసిన 40 కేజీల కేకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం కేక్ కట్ చేసిన అందరికీ పంచిపెట్టారు.

వైద్య శిబిరానికి స్పందన

ఇచ్ఛాపురం : ఎమ్మెల్యే బెందాళం అశోక్ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య, రక్తదాన శిబిరాలు విజయవంతమయ్యాయి. తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్, ఉనా సంతోషకుమార్, జన్నిల సంతోష్ నారాయణ్‌రావు ఆధ్వర్యాన గురువారం ఈ శిబిరాలను ఏర్పాటు చేశారు. శ్రీకాకుళం మెడికవర్ ఆస్పత్రి వైద్యులు 221 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. లయన్స్ క్లబ్ అధ్వర్యాన రక్తదాన శిభిరం నిర్వహించారు. 48 మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రెయ్య జానకిరావు, జిలాని, ఆసి లీలారాణి పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : మందులను అందజేస్తున్న జయదేవ్

పోస్టర్‌ను అందజేస్తున్న యూనియన్ నాయకులు

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

ప్రజాశక్తి- పలాస

రైల్వేశాఖలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఈస్ట్‌కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ అధ్యక్షులు, ఎం.ఉమామహేశ్వరరావు, జాయింట్ జనరల్ సెక్రటరీ మట్ట రామకృష్ణ డిమాండ్ చేశారు. చలో ఢిల్లీ కార్యక్రమానికి మద్దతుగా పలాసలో గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు ఇబ్బంది కలిగించే విధంగా రైల్వేలో కొత్త నిబంధనలు తీసుకురావడాన్ని తప్పుబట్టారు.

కొత్తగా ఉద్యోగాలు పొందిన వారికి పెన్షన్ పూర్తిగా ఉండదని అన్నారు. కేవలం జీతభత్యాలపైనే ఆధారపడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగ విరమణ తరువాత అనేక రాయతీలతో పాటు పెన్షన్ అనేది ప్రతి ఉద్యోగి కళని, దీన్ని కాలరాసే విధంగా ఈ రైల్వేశాఖ నిర్ణయం తీసుకోవడం తగదని అన్నారు. పాత పెన్షన్ విధానం అమలు చేయాలని 2022, నవంబరు 28 నుంచి ఉద్యమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. వివిధ దేశాల్లో పోరాటాలు చేసిన తరువాత చలో ఢిల్లీకి పిలుపునిచ్చామని అన్నారు. అనంతరం రైల్వే స్టేషన్ మేనేజర్‌కు ఆంధ్రా యూనియన్ పోరాటాల పోస్టర్లను అందించారు. కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, బి.గాంధీ, ఎం.డి.వి రమణ, హెచ్.ఎస్ దామోదర్, విజయకుమార్, కె.కృష్ణ పాల్గొన్నారు.

సొంత నిధులతో చెరువు అభివృద్ధి

ప్రజాశక్తి- రణస్థలం

రణస్థలం మండల కేంద్రంలో విజయనగరం మహరాజుల పరిపాలన నుంచి పెద్ద చెరువు ఉంది. ఈ చుట్టు పక్కల గ్రామాలకు ఇదే పెద్ద చెరువు. పూర్వం స్థానికులకు, పాదచారులకు ఈ చెరువే ప్రధాన ఆధారం. ఎంతో చరిత్ర కలిగిన చెరువు నిరాధరణకు గురైంది. రణస్థలం మాజీ సర్పంచ్ పిన్నింటి అప్పలనలసయ్య కుమారుడు సత్యంనాయుడు నడుం బిగించారు. రూ.లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ప్రొక్లెయినర్‌తో చెరువులోని పూడికలను తీయించారు. వ్యర్థ జలాలను మోటార్లు పెట్టి తోడించారు. అలాగే చెరువు చుట్టూ స్నానాలు చేసేందుకు వీలుగా మెట్లు నిర్మించారు. చెరువు గట్టు చుట్టూ 99 కొబ్బరి మొక్కలు నాటించారు. విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. చెరువు ఆలనాపాలనా చూసేందుకు వాచ్‌మెన్‌ను నియమమించారు. అలాగే చెరువు గట్టు చుట్టూ కూర్చోడానికి సిమెంట్ బల్లలు, పెద్ద బోరు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా సత్యంనాయుడు మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన చెరువుని ఇలా మురుకు కూపంలా మారడం తట్టుకోలేకపోయానని అన్నారు. ను నా తండ్రి జ్ఞపకార్థం ఈ చెరువుకు పూర్వవైభవం తెవాలని నా సొంత నిధులతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

మెట్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సీతంనాయుడు

గ్రంథాలయం తనిఖీ

మెళియాపుట్టి : స్థానిక శాఖాగ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుర్రి కుమార్‌రాజా గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయ నిర్వహణ, రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో వర్షాలకు కారిపోయి పుస్తకాలు తడిసిపోతున్నాయని గ్రంథాలయ అధికారి అనురాధ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో మరమ్మతులు చేయిస్తామని ఆయన హామీనిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ జి.వి.ఎస్.శంకరరావు, కాళ్లరాజు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న కుమార్‌రాజా

వ్యక్తికి గాయాలు

రణస్థలం రూరల్ : మండలంలోని పతివాడపా లెం వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యురబాటి రమణారావు గాయపడ్డాడు. మండలంలోని పైడిభీమవరం పంచాయతీ వరిసాంలో ఉన్న శ్యాం ఫిష్టన్‌లో రమణారావు కార్మికుడు పనిచేస్తున్నాడు. పనులు ముగించుకుని ఇంటికి వస్తుండగా... ఫ్లైవార్‌పై గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గాయపడ్డాడు. తోటి కార్మికులు 108లో కొండములగాం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం జిల్లా కేంద్రాన్ని ఆస్పత్రికి తరలించారు.

ధనంజయరెడ్డిని కలిసిన వాణి

టెక్కలి రూరల్ : టెక్కలి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి దువ్వాడ వాణి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక కార్యదర్శి ధనంజయరెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గురువారం రాజధానిలోని తాడేపల్లిలో గురువారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నియోజకవర్గంలోని పలు సమస్యల పరిష్కారానికి విన్నవించారు.

శిలాఫలకాలపై సర్పంచ్‌ల పేర్లు ఉండాలి

జలుమూరు: నా భూమి.. నా దేశం, నేలతల్లికి నమస్కారం.. వీరులకు వందనం.. పేరుతో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న శిలాఫలకాలపై గ్రామ సర్పంచ్‌ల పేర్లు లేకపోవడంపై వైసిపి పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షులు మన్మథరావు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం జలుమూరులో విలేకరులతో మాట్లాడారు. శిలాఫలకాలపై సర్పంచ్‌ల పేర్లు రాయించకపోవడంపై కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, డ్వామా పీడీలకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

ధర్నాను విజయవంతం చేయాలి

పొందూరు: జిల్లా కేంద్రంలో ఈ నెల 12న ఫ్యాప్టో ఆధ్వర్యాన నిర్వహించనున్న ధర్నాలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పూజారి హరిప్రసన్న, యుటిఎఫ్, ఎపిటిఎఫ్, డిటిఎఫ్ మండల అధ్యక్షులు జి.గోపాలరావు, ఎం.రమణారావు, బి.వెంకటేశ్వరరావులు కోరారు. పొందూరు మండలం కింతలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. జిఒ నంబరు 117 రద్దు, సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ పునరుద్ధరణ, బదిలీల అనంతరం జీతాలు చెల్లింపులు వంటి సమస్యలు పరిష్కారం కోరుతూ ధర్నా చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి దాసు

సాదాసీదాగా మండల సమావేశం

సోంపేట: సోంపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి డాక్టర్ ఎన్.దాసు అధ్యక్షతన గురువారం నిర్వహించిన మండల సమావేశం సాదాసీదాగా సాగిం ది. ఈ సందర్భంగా మండలానికి చెందిన వివిధ శాఖ అధికారులు తమ శాఖల పనితీరును తెలియజేశారు. అలాగే సభ్యులు పలువురు తమ పంచాయతీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి తెలియజే శారు. సమావేశంలో ఎంపిడిఒ బెందాళం వెంకటరమణ, తహశీల్దార్ సత్యనారాయణ, సభ్యులు పాల్గొన్నారు.

వరి పంటలో 'అజోల్లా'

ఆమదాలవలస : మండలంలోని చేపేనపేటలో ప్రకృతి వ్యవసాయ విభాగంలో భాగంగా సిబ్బంది వరి పంటలో రైతుల చేత అజోల్లా వేయించారు. ఈ సందర్భంగా యూనిట్ ఇన్‌ఛార్జి నక్క చిరంజీవి మాట్లాడుతూ గ్రామంలో ముందుగా వరినాట్లు వేసుకున్న రైతులతో అజోల్లా వేయిస్తున్నామని, ఇది పంటలో వేసుకుంటే నత్రజని పుష్కలంగా అందించడంతో పాటు కలుపు నివారణ అవుతుందని తెలిపారు. వరి సాగులో తప్పనిసరిగా రాజీలేని సూత్రాలు పాటించాలని అన్నారు.

నవధాన్యాల సాగుపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

నవధాన్యాలు వేయడం వల్ల రైతులకు ఎంతో లాభాలను చేకూరుతుందని ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్‌ఛార్జి గంట్యాడ ఏసుబాబు అన్నారు. మండలంలోని ఉప్పువలసలో పప్పల భాస్కరరావు 25 ఎకరాలు కొబ్బరి తోటలో నవధాన్యాలు వేసిన దానిని ఎన్ఎఫ్ఎ చంద్రభాను గురువారం పరిశీలించారు. పంట కోత ప్రయోగం చేసి దానివల్ల లాభాలు గురించి రైతులకు వివరించారు. ఈ నవధాన్యాలు కొబ్బరి, వరి ఆకు వేసే ముందు వేయడం వల్ల వేసిన 45 రోజులు తర్వాత కలియ దున్నాలని అన్నారు. దమ్ము పట్టి నాట్లు వేసుకున్నట్లయితే దానివల్ల నేల సారవంతం, మట్టి గుల్లలవుతు వానపాములు అభివృద్ధి చెందుతుందన్నారు. యూరియా, డిఎపి వేయనవసరం లేదన్నారు. కొబ్బరిలో అయితే 45 రోజుల తర్వాత కలియ దున్నట్లయితే దాని వల్ల నేల సారవంతం అయ్యి మట్టి మెత్తగా అవుతుందని అన్నారు. దానివల్ల కొబ్బరికాయలు పెరుగుదల ఉంటుందన్నారు. అందులో పెసర, మినుము, పిల్లి పెసర, కొర్ర రాగి తదితర పంటలు 30 రకాలు నవధాన్యాలు వేర్లు వ్యవస్థను పరిశీలించారు.

సర్పంచ్ ఎన్నికకు ఐదు నామినేషన్లు

ప్రజాశక్తి - నందిగాం

మండలంలోని అన్నాపురం సర్పంచ్ ఇటీవల అనారోగ్యంతో మతి చెందారు. దీంతో ఈ పదవి కాళీ ఏర్పడడంతో అధికారులు ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేశారు. దీంతో గురువారం ఐదు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి పి.శ్రీకాంత్‌వర్మ తెలిపారు.

రెండు వార్డులకు నాలుగు..

పొందూరు : మండలంలోని మేజరు పంచాయతీ పొందూరులో 14వ వార్డుకు, గోకర్ణపల్లి-2 వార్డు సభ్యుల ఎన్నికకు నామినేషన్ల గడువు గురువారంతో ముగిసింది. ఈ రెండు వార్డులకు కేవలం 4 నామినేషన్లు దాఖలయ్యాయని ఎంపిడిఒ సీపాన హరిహరరావు తెలిపారు. పొందూరు 14 వార్డుకు కేవలం ఒక్క నామినేషన్ దాఖలైంది. ఈ 14వ వార్డు సభ్యుడు అనకాపల్లి అక్కలనాయుడు అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుమారుడు అనకాపల్లి శివకుమార్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఈయన ఎన్నిక ఏకగ్రీవం కాగా, దానిని అధికారికంగా ఎన్నికల అధికారులు ప్రకటించాల్సి ఉంది. గోకర్ణపల్లి పంచాయతీలో 2వ వార్డు సభ్యుని ఎన్నికకు ముగ్గురు నామినేషన్లు దాకలు చేశారు. దీనికి చింతాడ సూర్యనారాయణ, గురుగుబెల్లి నర్సింగరావు, సీపాన వెంకటరమణలు నామినేషన్ దాఖలు చేశారు.ద్రవెని, బి.బాబూరావు, నామినేషన్లు దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే డిమ్మిడిజాల పంచాయితీలో వార్డుకుకు పల్లి కుమారి నామినేషన్ దాఖలు చేశారు.

చిరంజీవి అభిమానుల బైక్ ర్యాలీ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

భోళా శంకర్ సినిమా విడుదలను పురస్కరించుకుని నగరంలో నటుడు చిరంజీవి అభిమానులు గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని చిరంజీవి అభిమాన సంఘం నాయకుడు తైక్వాండో శ్రీను ప్రారంభించారు. అరసవల్లి నుంచి మిల్లు కూడలి, సూర్యమహల్ జంక్షన్ మీదుగా సన్ మ్యాక్స్ థియేటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. సినిమా విడుదలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ప్రేక్షకాదరణ తప్పక లభిస్తుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో చిరంజీవి కుటుంబ హీరోల అభిమానులు వైశ్యరాజు మోహన్, జోగిపాటి వంశీ, గొర్లె కిరణ్ కుమార్, సంతోష్, లింగాల హరీష్, గౌతమ్ పుక్కల నవీన్, తాళాడ శేఖర్, భాను, బన్నీ, అర్జున్ పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న అభిమానులు

తలసేమియా చిన్నారులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల్లో మానసిక ఉత్తేజాన్ని అందించడానికి రోటరీ క్లబ్, న్యూశ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు సంయుక్తంగా గురువారం ఆటల పోటీలు నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా తలసీమియా, దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడే చిన్నారులకు బాపూజీ కళామందిర్ వేదికగా ఆటల పోటీలు నిర్వహించారు. అరసవల్లి దేవస్థానం ప్రధాన అర్చకులు శంకరశర్మ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. హరికాప్రసాద్ మాట్లాడుతూ న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలను కొనియాడారు. రోటరీ క్లబ్ కమ్యూనిటీ సర్వీసెస్ ఛైర్ తొత్తడి మణికంఠ ఆధ్వర్యాన చిన్నారులకు చెస్, కేరమ్స్, డ్రాయింగ్, స్పూన్ లెమన్ వంటి మానసిక ఆనందం పొందే వివిధ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గీతాశ్రీకాంత్, బారాటం శ్రీనివాస్, డాక్టర్ మంత్రి వెంకట్ స్వామి, జైశ్రీరామ్, న్యూశ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు ఫౌండేషన్ చిందు శ్రీకాంత్, పూడి బాల ఆదిత్య పాల్గొన్నారు.

శివారు భూములకు సాగునీరు అందించాలి

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

మండలంలోని శివారు భూములకు వంశధార కాలువల ద్వారా ఇప్పటి వరకు సాగునీరు అందకపోవడంతో నాట్లు పడక, వారి నారు ఎండిపోతుందని లఖందిడ్డి సర్పంచ్ బమ్మిడి గణపతిస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక వంశధార కార్యాలయం వద్ద గురువారం విలేకరులతో మాట్లాడారు. 36ఆర్ గంగరాం వంశధార కాలువకు పూడికతీతతో పాటు ఎలాంటి మరమ్మతులు నిర్వహించకపోవడంతో కోటబొమ్మాళి, బంజీరుపేట, యలమంచిలి, మామిడివానిపేట, మూలపేట, లఖందిడ్డి, గంగరాం, తలగానిపేట, రాయిపాడు, నూకపేట, గురువెల్లిపేట గ్రామాలకు ఇప్పటి వరకు సాగునీరు అందలేదని అన్నారు. దీంతో 2,500 ఎకరాలల్లో వరినాట్లు పడలేదని పేర్కొన్నారు. వరి నారు పోసి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు దమ్ములు కాకపోవడంతో పాడైపోయే పరిస్థితి నెలకొందని అన్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి శివారు భూములకు సాగునీరు అందించాలని కోరుతున్నారు. ఈయన వెంట వైసిపి నాయకులు నేతింటి సింహాచలం ఉన్నారు.

చిరంజీవిపై విమర్శలు సిగ్గుచేటు

ప్రజాశక్తి- పలాస

దుర్గారావు

సినీనటుడు చిరంజీవిపై పేర్ని నాని విమర్శించడం సిగ్గుచేటుగా ఉందని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.దుర్గా రావు అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. కేంద్ర మంత్రిగా చిరంజీవి ఉన్న సమయంలో ప్రత్యేక హోదా గురించి పోరాడలేదని పేర్ని నాని వ్యాఖ్యానించడం గురివింద గింజ సామెతను గుర్తు చేస్తుందన్నారు. 2014 ఫిబ్రవరి 18 కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్‌లో రాష్ట్రాన్ని విభజన చేస్తున్నట్లు ప్రకటిస్తే... హైదరాబాద్ కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటు చేయాలని చిరంజీవి కాంగ్రెస్ నాయకత్వాన్ని కోరారని గుర్తు చేశారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న పేర్ని నాని రాష్ట్ర విభజనను వ్యతిరేకించలేదని విమర్శించలే దని అన్నారు. రాష్ట్ర విభజనకు సంతకం చేసిన పేర్ని నాని ఇ ప్పుడు ప్రత్యేక హోదా గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంద న్నారు. విభజనకు సంతకం చేయకపోతే నాని పదవికి ఎందు కు రాజీనామా చేయలేదని హరీష్ కుమార్ ప్రశ్నించారు.

చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న కళాశాల సిబ్బంది

చైతన్య రచనలు అవసరం

టెక్కలి : ప్రజా శ్రేయస్సుని కాంక్షిస్తూ రచయితలు చేసే రచనలు ప్రజా చైతన్యానికి అవసరమని టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబూరు గోవిందమ్మ అన్నారు. మా తెలుగు తల్లి గేయ రచయిత శంకరం బాడీ సుందరాచారి జయంతి వేడుక గురువారం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ వైవిసిహెచ్ లీలా పద్మజ సుందరాచారి జీవిత విశేషాలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బేపల సతీష్‌కుమార్, కో-ఆర్డినేటర్ లూక్‌పాల్ ఝాన్సీరాణి, జి.కసవయ్య, తిరుమలరావు పాల్గొన్నారు.

నేడు వికలాంగుల గుర్తింపు శిబిరం

పలాస : వికలాంగులు, వయోవృద్ధులు బహుళ ప్రయోజన గుర్తింపు శిబిరాన్ని ఎంపిడిఒ కార్యాలయం ఎదురుగా శు క్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తున్నామని ఎంపిడిఒ రమేష్‌నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ, వజ్రపుకొత్తూరు, పలాస మండలాల సచివాలయాల పరిధిలోని వికలాంగులు, వయోవృద్ధులు మెడికల్ బోర్డు జారీ చేసిన సదరం వైద్య ధ్రువీకరణ పత్రం (40 శాతం అంతకన్నా ఎక్కువ), రేషన్, ఆధార్ కార్డులు, అంగవైకల్యం కనిపించే విధంగా రెండు పాస్పోర్టు ఫొటోలు, యుడిఐడి కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. గత మూడేళ్లల్లో ఉపకరణాలు తీసుకున్న వారు అర్హులు కారని అన్నారు. ఈ శిబిరం కేవలం సహాయ ఉపకరణాల గుర్తింపుకు మాత్రమేనని స్పష్టం చేశారు. శిబిరంలో ఏ విధమైన వైద్య ధ్రువీకరణ పత్రాలు, పింఛన్ల గుర్తింపు కోసం మాత్రమేనని గమనించాలని తెలిపారు. వస్తువుల, పరికరాల గుర్తింపు కోసం మాత్రమే ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పంటకోత ప్రయోగాలపై అవగాహన

ఇచ్ఛాపురం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ-క్రాప్, పంట కోత ప్రయోగాలపై మండల ఎఒ భార్గవి గురువారం అవగాహన కల్పించారు. ఈ ప్రయోగాల్లో అనుసరించాల్సిన విధి విధానాలపై వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ స్టేటస్టిక్ ఆఫీసర్ గణపతి, డిప్యూటీ స్టేటస్టికల్ ఆఫీసర్ బి.కె.వి.కుమారి, సివిల్ సప్లయి డిటి సంతోష్, విఆర్‌ఒలు, విఆర్‌ఎలు పాల్గొన్నారు.

సేవలే గుర్తింపునిస్తాయి

కోటబొమ్మాళి: వృత్తిపరంగా మనం చేసిన సేవలే సంఘంలో మనకు మంచి గుర్తింపు నిస్తుందని కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ల సంజీవరావు అన్నారు. స్థానిక ఎంపియుపి పాఠశాలలో మూడేళ్లుగా సేవలందించి ఉద్యోగోన్నతిపై మరో పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయుడు హనుమంతు శివప్రసాద్‌కు గురువారం సన్మానించారు. విద్యా కమిటీ ఛైర్మన్ పాల్గొన్నారు.